

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 22, జూలై 2025 పేజీలు - 8

# కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయాలి

**- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతనే కాంగ్రెస్ మండల కమిటీలు**

**- స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలలో గెలుపొందాలి**

**- ఏఐసీసీ సెక్రెటరీ, జిల్లా ఇంచార్జ్ సంపత్ కుమార్**



*నల్గొండ జిల్లా బ్యూరో*

సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాలని ఏఐసీసీ సెక్రెటరీ, జిల్లా ఇంచార్జ్ సంపత్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశం అనంతరం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సంస్థగత పునర్నిర్మాణంలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ కుటుంబ పాలన సాగించిందని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తుందని వెల్లడించారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజలకు

మిగతా 2లో

# ఉచితాలు తగ్గించి ఉపాధి కల్పించాలి

**- పథకాల కోసం ప్రజలు ఎదురుచూసే పరిస్థితి ఉండొద్దు**

**- రాజకీయ నాయకుల భాష మారాలి**

**- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

*నల్గొండ జిల్లా బ్యూరో*



రాజకీయ పార్టీలు ఉచితలకు కట్టడి చేసి యువతకు, ప్రజలకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నల్గొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఉచితాలు ఇవ్వడం వల్ల ఆయా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు ఉచిత వాగ్దానాలు చేయకుండా కట్టడి చేసే విధంగా సుప్రీం కోర్టు, ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మధ్యకాలంలో రాజకీయ అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల భాషను ప్రజలు అసహించుకుంటున్నారన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని వారు భాషను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజంలో అవినీతి విపరీతంగా పెరిగిపోతుందని దాని అరికట్టడానికి రాజకీయ నాయకులు, ఉద్యోగులు భాగస్వాములు కావాలన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో కూడా అవినీతి ఎక్కువగా పెరిగిందని అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న నదుల అనుసంధానం విధానంగానేముందుకు సాగుతుందన్నారు. అవినీతితో భవిష్యత్తు తరాలకు ఇబ్బంది కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, కవితపై వచ్చిన ఫిర్యాదు పై ఆయన స్పందిస్తూ పెద్దల సభ గౌరవం తగ్గే విధంగా వ్యవహరించవద్దని ఆయన హితవు పలికారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకు ముందుగానే నీటి విడుదల చేయడం శుభ పరిణామం అని

మిగతా 2లో

# గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 38 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠా అరెస్టు

**– నిల్వ ఉంచిన 832 లీటర్ల స్పిరిట్**

**– 326 బాటిళ్లలో నింపబడిన 38 కాట్లన ఎంసీ విస్కి బాటిల్స్ స్వాధీనం**



మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాపురం గ్రామంలో ఒక షెడ్‌లో కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠాను రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సాయంతో హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు సోమవారం అరెస్టు చేయండం జరిగింది. వివరాల్లోకి మండలంలోని రామాపురం గ్రామానికి చంఎదిన తోట శివశంకర్ అనే వ్యక్తి సూర్యప్రకాష్ ఇల్లు, షెడ్‌లో సుమారు 832 లీటర్ల స్పిరిట్‌ను నిల్వ చేయడం జరిగింది. ఖాళీ బాటిల్స్‌ల్లో స్పిరిట్‌ను నింపి కాప్స్ బిగించి నకిలీ లేబుళ్లను అతికించి అమ్మే ప్రయత్నం చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సూపరిండెంట్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించగా ఈ దాడులలో 832 లీటర్ల స్పిరిట్‌తో పాటు 326 బాటిల్స్‌లో నింపబడిన 38 కాటన్ల ఎంసి విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. నకిలీ లేబుల్స్, ఎక్సైజ్ హిల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి కేసులో తోట శివశంకర్‌తో పాటు దుర్గికి చెందిన శ్రీరాం మహేష, షెడ్ యజమాని సూర్యప్రకాష్‌పై కేసు నమోదు చేయగా, మొదటి వ్యక్తి పరారీలో ఉండా మిగిలిన వారిని అరెస్టు చేసినట్లు అంజిరెడ్డి తెలిపారు. స్పిరిట్ లేబుల్స్ కాప్స్ సరఫరా చేసిన హైదరాబాద్‌కు చెందిన రూతల శ్రీనివాస్‌తో పాటు శ్రీకృష్ణా ఫార్మాకు చెందిన శివచరణ్‌సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. దాడులలో ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి, ఎస్ఐలు జగన్మోహన్‌రెడ్డి, సాయికిరణ్‌రెడ్డి, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాజుల వెంకటయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల వెంకటయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.సోమవారం వెంకటయ్య గుండెపోటుతో మృతి చెందగా వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వెంకటయ్య కాంగ్రెస్ పార్టీకి ఎనలేనిసేవ చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మృతుని కుమారులు రాజు, రాహుల్, గ్రామ శాఖ అధ్యక్షుడు బయ్య గంగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల సైదులు, ఏర్పుల వెంకన్న,బంటు పూజారి లింగయ్య,జటంగి లింగ మల్లు, భద్రయ్య,లింగమల్లు, మహేష్,శ్యామ్,మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి

## - గిద్దె రాజేష్

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వృద్ధుల, వితంతువుల, గీతా కార్మికుల, బీడీ కార్మికుల, చేనేత కార్మికుల పెన్షన్లను 4000 వేలకు పెంచాలని వికలాంగుల పింఛన్లను 6000 వేలకు పెంచాలని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరిగానే తీవ్రవీకల్యం కలిపిన వికలాంగులకు 15వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, రాష్ట్రంలో వికలాంగుల అట్రా సిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనే డిమాండ్‌తో పాటు దాదాపు 25 డిమాండ్లతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా ఆగస్టు 13 న నిర్వహించే వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సదస్సులును విజయవంతం చేయుటలో భాగంగా భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్న ఏఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే చేయూత పింఛన్‌దారుల జిల్లా సన్నాహక సదస్సుకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు అని, కావున జిల్లాలో ఉన్న వృద్ధులు, వితంతులు, గీతా కార్మికులు, బీడీ కార్మికులు, వికలాంగులు, ఇతర సామాజిక పింఛన్దారులు వేలాదిగా తరలివచ్చి జిల్లా సన్నాక విజయవంతం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కోరారు.



# సామాజిక అంతరాలను దూరం చేయడం విజ్ఞానంతోనే సాధ్యం

## - పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ని సందర్శించిన ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య



భువనగిరి, మేజర్‌న్యూస్ : సమాజంలోని సామాజిక అంతరాలను దూరం చేయడం విజ్ఞానంతో దూరం చేయాలని ప్రభుత్వవిప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు.జిల్లా కేంద్రంలో గత సంవత్సర కాలంగా నిర్వహించబడుతున్న పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ని ప్రత్యేకంగా సందర్శించిన సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజ మార్పు కోసం ఇలాంటి నాలెడ్జ్ సెంటర్స్ ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని అన్నారు. ఈనాలెడ్జ్ సెంటర్లో ఉన్నటువంటి పుస్తకాలు గొప్ప పరివర్తనను తీసుకువస్తాయని మహనీయులు గౌతమ బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాశాహెబ్ అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన పుస్తకాలు నేటి యువతకు ఆదర్శనీయమని, స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ నాలెడ్జ్ సెంటర్‌కి బీర్ల ఫౌండేషన్ నుండి పుస్తకాలను అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు సురుపంగ శివలింగం, భానోతు భాస్కర్ నాయక్, బొట్ల రమేష్‌లను అభినందించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహా, నాయకులు ఎం.డి.అత్తహర్, కోళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతనే మండల కాంగ్రెస్ పార్టీ కమిటీలను వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా కమిటీలో పనిచేసే వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి ఆ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ,తిప్పర్తి,కనగల్ మాజీ జెడ్పీటీసిలు వంగూరి లక్ష్మయ్య,పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ మాజీ ఎంపీపీ మనిమద్ది సుమన్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప్ రెడ్డి, ఆర్టీఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, నల్గొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, వంగాల అనిల్ రెడ్డి దుబ్బ అశోక్, గాలి నాగరాజు పాల్గొన్నారు.

# ఉచితాలు తగ్గించి ఉపాధి కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగ పదవులను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎన్నికలలో వేలకోట్లు డబ్బులు ఖర్చు పెడుతున్నారని దీంతో అన్ని రాష్ట్రాలలో అవినీతి పెరిగిపోతుందన్నారు. ముఖ్యంగా సమాజంలోని అవినీతిని ప్రతి ఒక్కరు కట్టడి చేసేందుకు ప్రయత్నించాలన్నారు.

# జీవితం శాశ్వతం కాదు... సేవా సాధన సత్సంగ్ శాశ్వతం

## - ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు గురూజీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : జీవితం మొదటి పని శ్వాస తీసుకోవడం, చివరి పని శ్వాస వదలడం ఈ మధ్యలోనే జీవితం కొనసాగుతుంది అని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాస రావు గురుజీ చెప్పారు. చిట్యాల మండలంలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో మూడు రోజులుగా గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో ఆ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో యోగ, ప్రాణాయామం, పద్మ సాధన, ధ్యానం, షార్ట్ సుదర్శన క్రియలపై నిర్వహించిన శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. మౌనం, ఆత్మానందం, జ్ఞానం, ప్రేమ లాంటి శాశ్వత విలువలపై గురూజీ మార్గదర్శనం చేశారు. ఈ తరగతుల్లో పాల్గొన్న శిక్షకులు స్ఫూర్తిగా యోగాసనాలు, ప్రాణాయామ పద్ధతులు నేర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు గూరూజీ మాట్లాడుతూ ఇంటివద్ద ప్రతిరోజూ షార్ట్ సుదర్శన క్రియ చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రోజూ కనీసం ఒక గంట సాధన చేస్తే మిగిలిన 23 గంటలూ శక్తివంతంగా గడిపేలా చేస్తుందని చెప్పారు. ఇది వ్యక్తిగత జీవితానికే కాదు, కుటుంబానికి, సమాజానికి కూడా పాజిటివ్ ఎనర్జీని అందిస్తుంది అని వివరించారు. మౌనం మనలో కొత్త ఆలోచనలకు ద్వారాలు తెరుస్తుందని, ప్రతి రోజు కనీసం రెండు నిమిషాలు మౌనంగా ఉంటే జీవితంలో శాంతి, ఆత్మపరిశుభ్రత పొందవచ్చు అని తెలిపారు. మంచి నాయకుడు ఎల్లప్పుడూ చైతన్యవంతుడిగా ఉంటాడనీ, ప్రతి సవాలునీ అవకాశంగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాధకులు గురూజీని శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరికి రవిశంకర్ గురూజీ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పోకల దేవదాస్, గంజి గోవర్ధన్, ఏళ్ల బయ్యన్న, కోనేటి యాదగిరి, బూరుగు కృష్ణమూర్తి, తేరేట్ పల్లి హనుమంతు, మేడిశెట్టి ఉమాశంకర్, పొన్నం లక్ష్మయ్య, పోకల అశోక్, పోకల కరుణాకర్, కందాటి కృష్ణారెడ్డి, మేడబోయిన శ్రీను, కొనతం కృష్ణారెడ్డి, భోగ యాదగిరి, గట్టు సుధాకర్ రెడ్డి, పంతంగి సాయి, గట్టు సునీత రెడ్డి, బొడ్డు శ్రీను గౌడ్, శివరామకృష్ణ, బల్గూరి సైదులు, ఇమ్మడి సత్యనారాయణ, జాల లింగస్వామి, బల్గూరి యశ్వంత్, బండమీది శంకర్, బోయ స్వామి, పాకాల దినేష్, కురుపాటి లింగయ్య, పల్లపు శివ, భాను ప్రసాద్, బోయ చిన్న స్వామి, ప్రదీప్, రాము, రమేష్, వెంకన్న, సాయి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి చెంత..గోరింట వేడుక

చిట్యాల, మేజర్‌న్యూస్ : ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని చిట్యాల కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆవరణలో గోరింటాకు వేడుకను రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. గోరింటాకును అమ్మాయిలు తమ చేతులకు అందంగా అలంకరించుకున్నారు. వారి వెంట వచ్చిన తల్లులు వారికి సహకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బలి శివశంకర్ రెడ్డి, లారీ యజమానుల సంఘం గౌరవాధ్యక్షుడు జగిని భిక్షం రెడ్డి, సోమిరెడ్డి శంకర్ రెడ్డి, చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బంగారం షాపులో భారీ చోరీ..

## సుమారు 18 కేజీల

## బంగారం అపహరించిన దుండగులు





సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని సాయి సంతోషి జ్యువెలరీ షాపులో ఆదివారం రాత్రి బంగారం షాపులో భారీ చోరీ జరిగింది. షాపు యజమాని తెడ్ల కిషోర్, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం షాపును యదావిధిగా మూసివేసి వెళ్ళిపోయారు. సోమవారం ఉదయం షాపు తెరిచిచూడగా షట్టర్ పగులిపోయి ఉండటంతో వెంటనే దొంగతనం జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు వివరించారు. షాపు వెనుక భాగంలో ఉన్న బాలాజీ గ్రాండ్ ఎదురుగా గల రెండు బాత్రూమ్‌ల గోడలలో రంధ్రం చేసి గ్యాస్ కట్టర్లతో షట్టర్లను కట్ చేసి దొంగలు లోపలికి ప్రవేశించినట్లుగా ఉందని తెలిపారు. ఇలాంటి తరహా దొంగతనం 2011లో కూడా జరిగినట్లు పోలీసులు తెలిపారు. డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యములో 5 ప్రత్యేక బృందాలను నియమించినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ నరసింహ, డిఎస్పీ ప్రసన్నకుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సిఐ వెంకటయ్య, పోలీసు టెక్నికల్ టీమ్స్, క్లూస్ టీమ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్‌కు నివాళులు




చిట్యాల, మేజర్‌న్యూస్ : కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నాయకులు అచ్యుతానందన్(102)అనారోగ్య కారణాల చేత మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి ,సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు తెలిపారు. కామ్రేడ్ అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రి గానే కాకుండా, సిపిఎం వ్యవస్థాపక నాయకుల్లో ఒకరిగా దేశంలో జరిగే అనేక ప్రజా ఆందోళన,పోరాట కార్యక్రమాల్లో నాయకత్వం వహించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. వారి మరణం సిపిఎం పార్టీకే కాకుండా వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు.దేశం ఒక గొప్ప రాజకీయ నాయకున్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

చిట్యాల, మేజర్‌న్యూస్ : వివిధ కారణాలతో మధ్యలో చదువులు ఆపేసిన వారి కొరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న కాపర్తి ప్రధానోపాధ్యాయులు కోర్స్ కోఆర్డినేటర్ పి సైదానాయక్ ,సహాయక కోఆర్డినేటర్ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకాపర్తి నందు ఓపెన్ స్కూల్ సెంటర్ నిర్వహించబడుతుందని, 2025- 26 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్లో చేరదలచిన వారు ఈనెల 31వ తేదీలోపు అడ్మిషన్లు పొందవలసిందిగా తెలియజేశారు. ఓపెన్ టెన్త్ అడ్మిషన్ పొందుటకు 31 ఆగస్టు నాటికి 14 సంవత్సరాలు నుండి ఉండాలని, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ పొందుటకు 31 ఆగస్టు నాటికి 15 సంవత్సరాలు నిండి ఉండాలని తెలియజేశారు. ఓపెన్ టెన్త్‌లో చేరుటకు వారు చదివిన తరగతి యొక్క రికార్డు షీట్ లేదా టిసి, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఒక ఫోటో సమర్పించాలని, ఓపెన్ ఇంటర్లో చేరుటకు పదవ తరగతి పాస్ మెమో, పదో తరగతి టిసి, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఒక ఫోటో సమర్పించవలసి ఉంటుందని తెలియజేశారు. పైన పేర్కొనబడిన ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలను ఇవ్వవలసిందిగా కోరినారు ఒకే సంవత్సరంలో ఇంటర్ కోర్సు పూర్తిచేసేటువంటి అవకాశం ఉందని తెలియజేస్తూ ఇతర వివరాల కొరకు 9441331489, 9441291637 ఫోన్ నెంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

# కృష్ణ కౌండిన్యకు అభినందనలు తెలిపిన ప్రమోద సాహితి



చిట్యాల, మేజర్‌న్యూస్ : భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ శ్రీ సత్య సాయి జిల్లా రచయితల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో హిందూపురంలో ఆదివారం నిర్వహించబడిన కార్యక్రమములో ముట్నూరి కృష్ణారావు సాహితీ సేవ పురస్కారాన్ని నల్గొండ జిల్లాకు చెందిన ప్రముఖ కవి రచయిత కృష్ణ కౌండిన్యకు, యోగా గురువు రవిశంకర్, గజల్ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా స్వీకరించిన సందర్భంగా ప్రమోద సాహితి చిట్యాల అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి తాడూరి చంద్రం, తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, కాసుల ఆంజనేయులు, బహదూర్ సింగ్, సిలువేరు నరసింహ, నర్రా బిక్షం రెడ్డి, సిలువేరు కృష్ణ, రామ్ రెడ్డి, ఎల్లోజి బ్రహ్మచారి, అద్దెల లక్ష్మారెడ్డి తదితరులు అభినందించారు.

# రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్ కొనసాగుతుందని రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని రైతులకు అవసరమైన యూరియా, ఎరువులను అందుబాటులో వచ్చారని కోరారు. దొడ్డు రకం యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నారు. నానో యూరియా వాడకాన్ని పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఆయకట్టు పరిధిలోని రైతులు నారుమళ్లు పోసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే ఎడమకాలవకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. నీటి విడుదల పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. రైతు భరోసాలు వెంటనే విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న రైతు రుణమాఫీ ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లుట్ల సైదులు, వస్కుల సూర్యం, బిక్షం, సాయన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తడకమళ్ళ క్రాస్ రోడ్డు ఫౌంటెన్‌ను వెడల్పు తగ్గించాలి

## - ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు

## - భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ వన్ టౌన్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో తడకమళ్ళ క్రాస్ రోడ్ యందు గల ఫౌంటెన్ నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఫౌంటెన్ ను కుదించాలి. తడకమళ్ళ క్రాస్ రోడ్ నుండి యాదగిరిపల్లి వరకు 100 ఫీట్ల రోడ్డుకు నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్న ఈరోజు వరకు కూడా పనులు మొదలు పెట్టలేదు పట్టణంలోని ఈ రోడ్డు 10 వార్డును కలుపుకొని పోతూ పదికి పైగా గ్రామపంచాయతీలు కలుపుకొని పోతూ ముఖ్యమైన దేవాలయాలు ఉంటూ ఎప్పుడు జన సంచారంతో ఉండే ఈ రోడ్డును తక్షణమే పనులు ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ వన్ టౌన్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు, రేపాల పురుషోత్తం రెడ్డి, ఎడ్ల రమేష్, బంటు సైదులు, అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, కనుమంత రెడ్డి, అశోక్ రెడ్డి, సీతారాం రెడ్డి, చిల్లంచర్ల అబి, లక్ష్మణ్ సింగ్, బంటు యాదగిరి, బిజెపి మిర్యాలగూడ వన్ టౌన్ అధ్యక్షులు బంటుగిరి, ప్రధాన కార్యదర్శులు కొంగరి వెంకటరమణ, మూల రాజిరెడ్డి, బొట్టు సోములు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నక్క రవి, నక్క శీను, జానా బాయ్, మొదల అశోక్, ఇటుకల చరణ్ తేజ, బంటు పృథ్వీ పాల్గొన్నారు.

## మాల మహానాడు నాగార్జునసాగర్

# నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మర్రి వెంకన్న

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆదేశాల మేరకు మాల మహానాడు నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా గెస్ట్ హౌస్‌లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జంగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు మధు బాబు హాజరై గుర్రంపూడ్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన మర్రి వెంకటేష్ గారిని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా నియమించి నియమక పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శులు జంగాల భిక్షంగారు సామ వెంకట్ రాములు మాల మహానాడు రాష్ట నాయకులు తిరుగమల్ల షాలెమ్ రాజు మహిళా రాష్ట్ర కార్యదర్శి సుమలత నల్లగొండ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నాగమణి,సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాలమ్మ, నల్లగొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక,జిల్లా కార్యదర్శి శ్రీలత,సూర్యాపేట జిల్లా మహిళా కార్యదర్శి అరుణ,హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు నాగేంద్ర, నాగార్జునసాగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రూవ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు మర్రి వెంకటయ్య, పెద్దవూర మండల అధ్యక్షుడు మద్దూరి శ్రీనివాస్,గుర్రంపోడు మండల అధ్యక్షుడు సల్వాది ప్రభాకర్, గుర్రంపొడు ప్రధాన కార్యదర్శి గోగు జగన్,గుర్రంపూడ్ మండల యూత్ అధ్యక్షులు సల్వాది రజినీకాంత్, పెదవురా మండల మహిళా అధ్యక్షురాలు శారద, మహిళ నాయకురాలు సంధ్య, గంటల బిక్షం, వినయ్, కాష్మోల రమేష్ గోగు నగేష్, వెంకన్న శ్రీనివాస్,విష్ణు, మల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : మానవ సేవయే మాధవ సేవగా ప్రజలకు సేవలు అందిస్తున్న సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, నూతన భవనంలో ప్రారంభించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించినారు. అనంతరం మాట్లాడుతూ సంధ్య నర్సింగ్ హెూమ్ పేరిట గత 25 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు సేవలు అందిస్తున్న సంధ్య హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ధనార్జన ధ్యేయంగా కాకుండా, ప్రజలకు తక్కువ ఖర్చుతో సేవలందిస్తున్నారు. అధునాతన పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం, నర్సింగ్ బృందంచే వైద్య సేవలు అందిస్తారని అన్నారు. సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో జనరల్ సర్జన్, జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్, గైనకాలజిస్ట్, ఆర్థో పెడిక్ సర్జన్, స్కిన్ స్పెషలిస్ట్, కార్డియాలజిస్ట్, ఈఎన్‌టి సర్జన్, డెంటల్ సర్జన్‌ల పర్యవేక్షణలో రోగులకు చికిత్స అందిస్తారని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంధ్యా, డా.ఎం సుధీర్ రెడ్డి, డా.వి.సాయి కిరణ్, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తాల శ్రీనివాస్, యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## – అదనపు కలెక్టర్ భాస్కరరావు

భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను విద్యార్థినిలు ఉపయోగించుకుంటూ మంచిగా చదువుకోవాలని స్థానిక సంస్థల అదనప కలెక్టర్ భాస్కరరావు అన్నారు. భువనగిరి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) స్కూల్‌ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థినీనులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏఎన్ఎం రావడం లేదని తెలుసుకొని వెంటనే డీఈఓతో ఫోన్లో మాట్లాడి కొత్తవారిని తీసుకోవాలని డి.ఈ.ఓ కి చెప్పడం జరిగింది.పాఠశాలలో విద్యార్థినిలు ఇబ్బంది లేకుండా ప్రతిరోజు స్కూల్ కి ఒక వాటర్ ట్యాంక్ పంపించవలసిందిగా సంబంధిత అధికారులకు తెలిపారు పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల యూనిఫార్మ్ అందరికీ వచ్చాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సరిపోను టీచర్స్ ఉన్నారా లేరా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుంటూ స్నేహ పూర్వకంగా అందరూ కలసి ఉంది మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.



# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ సమీపంలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.

# ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా 18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో మాడుగులపల్లి మండలం, అడవిదేవులపల్లి మండలాల్లోని ప్రతీ గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలన సమయంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తూ ప్రజా పాలన అందిస్తున్న దానిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం అయ్యాము అని అన్నారు. కావున ఈ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతీ గ్రామాన గడప గడపకు తీసుకెళ్లి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలను ప్రజలకు వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

## అంగన్వాడి టీచర్స్ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో సోమవారం అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ జనరల్ బాడీ సమావేశంలో అంగన్వాడి టీచర్స్ సంఘం జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల్లో ఆయాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్న ప్రభుత్వాలు ఏ మాత్రం స్పందించే పరిస్థితిలో లేవు తక్షణమే ప్రభుత్వాల స్పందించి ఆయా పోస్టులు భర్తీ చేయాలని అన్నారు అదేవిధంగా స్కూల్లో కుక్కర్ సమస్య గ్యాస్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు సొంత భవనాలు లేక పిల్లలు ఇబ్బందులు పడతా ఉన్నారు తక్షణమే ప్రభుత్వాలు స్పందించి సొంత బిల్డింగులు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు ఫోన్ యాప్ ద్వారా టెక్నికల్ సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది తక్షణమే ఫోన్ యాప్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షులుగా నాగలక్ష్మి, కార్యదర్శిగా జానీ బేగం. మండల సభ్యులుగా. దుర్గాదేవి, జయమ్మ, విజయ, మంజుల, వజ్రమ్మ సుజాత, యాదమ్మ పాల్గొన్నారు

# క్షయ వ్యాధి నివారణకు ముందస్తు చర్యలు

## పెన్ పహాడ్, మేజర్ న్యూస్



మండల పరిధిలోని భక్తాలపురం లోని పల్లె దవఖానాలో శిబిర్ టు క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ప్రతి పల్లెలు టీ బి రాయిత గ్రామాలుగా తీర్చిదిద్దటమే టి బి ముక్త్ భారత్ కార్యక్రమం అని అన్నారు .కార్యక్రమంలో భాగంగా భక్తాలాపురం గ్రామములో టీ బి నివారణ కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. గ్రామ ప్రజలను టిబి పరీక్షలు నిర్వహించగ 55 మంది తెమడ పరీక్షలు నిర్వహించి టిబి లక్షణాలు ఉన్న పలువురిని వైద్య పరీక్షల నిమిత్తం టెస్టులకు పంపడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ టీ బి పై అవగాహన కలిగి ఉండాలన్నారు. దగ్గు, తెమడ, ఆయాసం, ఆకలి మందగించడం ఎక్కువ రోజులు ఉన్నట్లయితే, పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించి జాగ్రత్తలు వహించాలని సూచించారు. టిబి రాహిత తెలంగాణగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దానికి అనుగుణంగా ప్రజలు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూతరాజు శ్రీనివాస్, తంగేళ్ల చంద్రశేఖర్ రాజు, లింగాల రాజు, ఎల్ టి ప్రిన్స్, ఎన్ వెంకటరమణ, పి మన్నెమ్మ, ఏ సరిత, ఆశా కార్యకర్తలు ఎన్ రజిని, సుమలత, త్రివేణి, విజయ, రమణ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులంతా సంఘటితంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

### తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ మహాసభలో : కందుకూరి యాదగిరి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : వర్కింగ్ జర్నలిస్టులందరూ సంఘటితంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ద్వితీయ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసి ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తీసుకువెళ్లడమే కాకుండా తమ గురించి, తమ కుటుంబం గురించి ఆలోచించుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టుల హక్కులు సాధించుకునేందుకు అందరూ కృషి చేయాలని యూనియన్లకు అతీతంగా కృషి చేయాలని అన్నారు. తమ ప్రధాన డిమాండ్లైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు లేదా ఇల్లు కట్టించి ఇవ్వాలి. ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలీండర్లు, ప్రతిరోజు ఒక లీటర్ పెట్రోల్ ఇవ్వాలని, ఎలాంటి వేతనాలు లేకుండా వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహకారం అందే విధంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయాలపై గతములో పలువురు మంత్రులు, నాయకులకు వినతిపత్రాలు అందించినట్లు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు దూపాటి శ్యాంబాబు, దుర్గం బాలు, కొరివి సతీష్ యాదవ్, గట్టిగుండ్ల రాము, గొట్టె నాగరాజు యాదవ్, నరిసింహులు, రామకృష్ణారెడ్డి, రాష్ట్ర న్యాయ సలహాదారులు కొలిశెట్టి రామకృష్ణ, వివిధ జిల్లాల అద్యక్షులు గుంటి శ్రీనివాస్, చేపూరి సాయిబాబు, కొండ శ్రీనివాస్, రాకేష్‌కుమార్‌లతోపాటు వివిధ నియోజక వర్గాల అధ్యక్షులు, కార్యదర్శులు, మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చండూరు గౌడ సంఘం పట్టణ కమిటీ అధ్యక్షునిగా బోడ లవ కుమార్ గౌడ్

చండూరు, మేజర్‌న్యూస్ : గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన చండూరు పట్టణ కమిటీ అధ్యక్షునిగా సోమవారం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శిరదపల్లి రోడ్ శ్రీ కంతమహేశ్వర స్వామి ఆలయం దగ్గర గౌడ కుల పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గౌడ యువత, పెద్దలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహనికి పూలదండలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం టౌన్ అధ్యక్షులు బోడ లవ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులందరినీ ఐక్యం చేసి ఒక్కతాటిపై నడిపిస్తానని, గౌడ కులస్తులకు సంబంధించిన సమస్యలు తీర్చేందుకు తన వంతు కృషి చేస్తానని, గౌడ కులస్తుల, గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ప్రమాదం శాత్తు గీత కార్మికులు తాడిచెట్టు మీద నుంచి జారిపడితే ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం గీత కార్మికులకు త్వరగా లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు బోయ పల్లి రోశయ్య గౌడ్, చనగాని పెంటయ్య గౌడ్, బోడ రామలింగయ్య గౌడ్, నకిరేకంటి బిక్షమయ్య గౌడ్, తందారి యాదయ్య గౌడ్, గౌరవ అధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్ గౌడ్, మొగుదాల వెంకన్న గౌడ్, శేఖర్ గౌడ్, రాజు గౌడ్, పందుల సత్యం గౌడ్, కొత్త గంగాధర్ గౌడ్, నల్ల సత్యనారాయణ గౌడ్, ఆంజనేయులు గౌడ్, వంశీ గౌడ్, శేఖర్ గౌడ్,శ్రీను గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యం కోసం నామాపురం మాజీ ఎంపిటిసి 50,000 ఆర్థిక సాయం

### శ్రీ చిన్మయి హాస్పిటల్‌లో సొంత ఖర్చులతో ఆపరేషన్

### కృతజ్ఞతలు తెలిపిన నిరుపేద కుటుంబం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : వారొక మాజీ ప్రజా ప్రతినిధి ప్రజలకు సేవ చేస్తూనే ఆ గ్రామ ప్రజల యోగక్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆత్మీయులుగా కలిసి ఉంటారు. పదవి కాలం పూర్తయితే చాలు ఇక నాకేంటి పని అనుకునే నాయకులకు వీరు పూర్తిగా వ్యతిరేకం. నిరుపేదలకు కష్టం వచ్చిందంటే చాలు తక్షణమే స్పందిస్తున్నారు మేటిచందాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్. అదే గ్రామానికి చెందిన మందారి యాదయ్య గత నాలుగు సంత్సరాలుగా హెర్నియా హైడ్రోసెల్ తో అనారోగ్యంగా మంచానికి పరిమితమయ్యాడు. ఆపరేషన్ చేయించే స్తోమత లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. విషయం తెలుసుకున్న నామాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్ జబ్బుతో బాధపడుతున్న యాదయ్యకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా హైదరాబాదులోని శ్రీ చిన్మయి హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్ చేయించి జీవితంపై ఆశను కల్పించారు. యాదయ్య కుటుంబ సభ్యులు శ్రీ చిన్మయి హాస్పిటల్ అధినేత ఊరిపక్క నాగేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఈనెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో

# విద్యాసంస్థల బంద్

### పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్

నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించాలని, కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని పీడీఎస్యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, విద్యారంగాన్ని మొత్తం కార్పొరేట్ వ్యక్తులకు దారాదత్తం చేసిందని అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేస్తామని,ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని,ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్నటువంటి అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినప్పటికీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం విద్యారంగ సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు, తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దారుణం అని అన్నారు. ఈ నెల 23వ తేదీన విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు బన్నీ, మనోజ్, సాయి, విష్ణు, హరి, సురేష్, వీరన్న, వెంకటేష్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# మహేష్‌కు ఆర్థిక సహాయం చేసిన గ్రామస్తులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా ఉన్న మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన గునగంటి మహేష్‌కు గ్రామస్తులు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన గుణగంటి రాజయ్య అనారోగ్యంతో మృతి చెంది ఏడాది గడిచిన అనంతరం అతని భార్య గుండెపోటుతో మరణించింది. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి.వారి కుమారుడు గునగంటి మహేష్ ఒంటరివాడయ్యాడు. తల్లితండ్రులను కోల్పోయి ఒంటరిగా మారిన మహేష్‌కు తాము అండగా ఉంటామని గ్రామస్తులు ఆర్థికంగా చేయూత అందించారు. అదే గ్రామానికి చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ తరుపున 12000 రూపాయలు అందజేసి మహేష్‌కు ధైర్యంగా ఉండాలని చెప్పారు. గ్రామంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి అండగా నిలుస్తున్న బెస్ట్ ఫ్రెండ్స్‌కి పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్కి రమేష్, వెంకన్న, తొట్ల సుధాకర్, దయాకర్, పులుసు మహేష్, సుధాకర్, నామాల శ్రీధర్, శ్రీకాంత్, బిక్కి ప్రవీణ్, మల్లేష్, చీమల అంజయ్య, గుండాగాని రమేష్, తొట్ల అనిల్,కారిపోతుల వెంకట నారాయణ, బిక్కి పరమేష్, రమేష్ (టీచర్) తదితరులు పాల్గొన్నారు.

# కొండగడప విద్యార్థికి ప్రముఖుల ప్రశంసలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థిని కొండగడప గ్రామానికి చెందిన దొండ స్వాతి ప్రముఖ సాహితీవేత్తల నుండి ప్రశంసలు అందుకుంది. ఆచార్య సాగి కమలాకర్ శర్మ సంపాదకత్వంలో ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అశీతి ఉత్సవం సందర్భంగా వెలువడిన ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి సాహిత్య సమాలోచనం అక్షరాకాశం పుస్తకావిష్కరణ జరిగింది. మూసీ సాహిత్య ధార జాతీయ సాహిత్య పరిషత్ భాగ్యనగర్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలుగు యూనివర్సిటీ పటేల్ ఆడిటోరియంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి స్వాతిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్, ప్రసిద్ధ సాహితివేత్తలు ముదిగొండ శివప్రసాద్, నలిమిల భాస్కర్, ఆట్టం దత్తయ్య వంటి ప్రముఖుల వ్యాసాల సరసన తన వ్యాసం చోటు చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈసందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు ఆకవరం వల్లభాయ్, వీరాచారి, కృష్ణ, ఉప్పలయ్య తో పాటు పలువురు గ్రామస్తులు అభినందించారు.

# బొడ్రాయికి జలాభిషేకం



ఆత్మకూర్(ఎం), మేజర్‌న్యూస్ : వర్షాలు సమృద్ధిగా కురువాలని కోరుతూ మండల పరిధిలోని పారుపల్లి గ్రామ ప్రజలు బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసి జలాభిషేకం నిర్వహించారు. సోమవారం గ్రామస్తులంతా కలిసి వర్షాలు సమృద్ధిగా కురవక వరి, పత్తి గింజలు మొలకెత్తక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ వానలు సమృద్ధిగా కురువాలని ఇంటికొక జలకడవలతో గ్రామంలో ఉన్న బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుండి పడిన గీత కార్మికునికి గాయాలు




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామానికి చెందిన దేశగాని నరేష్ (32) గీత కార్మికుడు సోమవారం సాయంత్రం 4 గంటలకు రోజువారీగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడటం వల్ల ఎడమవైపు చాతి కింద బలంగా తగలడం వల్ల శ్వాస ఆడటం లేదు, నడుముకి బలంగా చెట్టు గుద్దుకోవటం వల్ల కదలేకుండా పోతున్నాడు తలకు కాలు చేతులకు అక్కడక్కడ బలమైన గాయాలు కావటం వల్ల రక్తం ధారలై కారింది వెంటనే 108 ద్వారా సూర్యాపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించినారు. నిత్యం జీవనోపాయం గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూ ఈ పేదరిక కుటుంబాన్ని ఆదుకొని వెంటనే ప్రభుత్వము తక్షణ సహాయము 5 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని బీసీ కార్పొరేషన్ నుండి 15,000 మంజూరు చేయా లని కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబుడిమాండ్ చేశారు.

# శాకంబరీగా రాజరాజేశ్వరి దేవి

## మహిళలచే కుంకుమార్చన

## దేవాలయానికి పోటెత్తిన భక్తులు

## శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలోని రాజరాజేశ్వరి దేవి శాకంబరిగా అలంకరించారు. ఈ సందర్భంగా పూజారి. శ్రీకాంత్ శర్మ మాట్లాడుతూ ఆషాడ మాసము చివరి ఏకాదశి సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించినట్లు ఆయన తెలిపారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి ని వందలాదిమంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం సందర్భంగా ఉదయము రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అర్చనలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాజరాజేశ్వరి అమ్మవారి కి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమార్చనలో పాల్గొన్నారు. అమ్మవారికి ఒడిబియ్యం పోశారు .కొంతమంది మహిళలు అమ్మవారికి చీర, శార, గాజులు తెచ్చి అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించారు.. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వాళ్ళు ప్రసాదాలు అందజేశారు.

# ఉరి వేసుకొని గొర్ల కాపరి మృతి

## దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గొర్ల కాపరి కడారి. చంద్రయ్య మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. చింతపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం బద్దవారిగూడెం గ్రామానికి చెందిన కడారి చంద్ర య్య వృత్తి వ్యవసాయం, గొర్రెల కాపరిగా జీవిస్తున్నాడు. మృతిని కుమారుడు కడారి. నరేందర్ పొలం వద్దకు వెళ్లి చూసినప్పుడు ఆయన తండ్రి వేప చెట్టుకు తాడుతో ఉరివేసుకొని మృతి చెందినట్లు కనిపించింది. వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వగా సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు మృతదేహానిక పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తము దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని భార్య కడారి ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు చింతపల్లి ఎస్సై ముత్యాల. రామ్మూర్తి తెలిపారు.

## ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో

# ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్‌ఖర్గే 86 వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎన్‌టియూసి నాయకులు కేక్‌క ట్ చేసి స్వీట్లను పంపిణీ చేసుకుని ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్, బ్లాక్ ఐఎన్‌టియూసి అధ్యక్షులు చిట్యాల అమర్‌నాధ్ రెడ్డి, ఐఎన్‌టియూసి మండల అధ్యక్షులు మేళ్లచెర్వు ముక్కంటి,పట్టణ ఐఎన్‌టియూసి అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్, సలిగంటి జానయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు, చీకూరి అంజయ్య పాల్గొన్నారు.

# ఆరుగ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ఆరుగ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని బిఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి విమర్శించారు.సోమవారం పట్టణంలో జరిగిన బిఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని, ఎన్నికలప్పుడే కాంగ్రెస్ పార్టీకి పథకాలు గుర్తుకొస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగ్గి బుద్ధిచెబుతారని అన్నారు. బీసీ రిజర్వేషన్ అంటూ బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. బీసీలకు బిఆర్‌ఎస్‌తో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత వచ్చిందని, ప్రతి ఒక్కరు కేసీఆర్ పాలన చూడాలని కోరుకుంటున్నారని, బిఆర్‌ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడం ఖాయమని, నియోజవర్గ వ్యాప్తంగా సర్పంచ్‌లు,ఎంపిటిసీలు గెలవడం ఖాయమని ఆయన అన్నారు.కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్, డిసిసిబి డైరక్టర్ అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు, పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫోటోగ్రాఫర్లందరూ కుటుంబ భరోసా పథకంలో చేరాలి

## ఫోటోగ్రాఫర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గాఫర్లందరూ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ అధ్యక్షులు హుస్సేన్ తెలిపారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి అధ్యక్షతన జరిగిన తిరుమలగిరి మండల నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రమాణస్వీకారం చేయించి రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర కోశాధికారి మాధవరె డ్డి చేతుల మీదుగా తిరుమలగిరి మండల నూతన అధ్యక్షుడు సుంకరి సుధీర్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి సాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, ఉపాధ్యక్షులు



పరుశరాములు, కుటుంబ భరోసా ఇన్‌చార్జి అర్జున్, కార్యదర్శి మహేష్‌లకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండల నూతన అధ్యక్షుడు సుధీర్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల ఫోటోగ్రాఫర్లందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ప్రతి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్‌లో ఖచ్చితంగా మండల సభ్యత్వం తీసుకోని దేశంలోనే మొట్టమొదటిగా ఫోటోగ్రాఫర్ కుటుంబాలకు ఒక భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ భరోసా పథకంలో చేరి వారి కుటుంబానికి రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ భరోసా ఉంది అనే ధీమాతో కలిగి ఉండాలని అన్నారు. ఇప్పటివరకు ఎంతోమంది ఫోటోగ్రాఫర్ల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమమే ధ్యేయంగా కుటుంబ భరోసా 10 రూ. నుండి 100 రూపాయల పథకాల లాంటి చారిత్రాత్మక నిర్ణయాలతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌కు ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసాలో చేరి వారి కుటుంబాలకు భరోసా ఉండేవిధంగా చేయాలని కోరారు. అనంతరం మండలంలోని నూతన సభ్యత్వం తీసుకున్న ఫోటోగ్రాఫర్లకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జనగాం జిల్లా అధ్యక్షుడు రామలక్ష్మణ్, రెడీన్ కలర్ ల్యాబ్ తిరుపతన్న, సూర్యాపేట జిల్లా కోశాధికారి బండారి లాలు, కుటుంబ భరోసా ఇంచార్జి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, తిరుమలగిరి మండల గౌరవ సలహాదారు కిష్టునాయక్, వర్రె గంగాధర్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు మధుకర్‌రెడ్డి, సురుగురు శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు. కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది.

సూర్య



# 101 యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా చేరాల కిరణ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



ప్రధాన కార్యదర్శి చేరాల విక్రం



ఉపాధ్యక్షుడు వంగూరి రాము



అధ్యక్షుడు చేరాల కిరణ్ కుమార్



నూతన అధ్యక్ష ,కార్యవర్గాన్ని సన్మానిస్తున్న యూత్ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని 101 యువజన సంఘం నూతన అధ్యక్షునిగా చేరాల కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మున్సిపల్ కేంద్రంలో సోమవారం జరిగిన యువజన సంఘం సమావేశంలో గౌరవ అధ్యక్షుడు చేరాల సుధీర్ కుమార్, మాజీ అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ, పుప్పాల రవి, వంగూరి క్రాంతికుమార్, చేరాల నవీన్, కట్కూరి లింగస్వామి ఆధ్వర్యంలో యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన గౌరవాధ్యక్షులుగా వంగూరి బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా వంగూరి రాము, ప్రధాన కార్యదర్శిగా చేరాల విక్రమ్ కుమార్, కోశాధికారిగా వంగూరి శివశంకర్, సహాయ కార్యదర్శిగా వంగూరి బాలరాజ్, క్రీడల కార్యదర్శిగా ధనమోని శివ, సాంస్కృతిక కార్యదర్శి వంగూరి అరుణ్ కుమార్, సమాచార కార్యదర్శిగా బాలమైసి నవీన్,చేరాల మహేందర్ ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు దొడ్డమోని సురేష్,చెక్కశ్రీకాంత్, వంగూరి సతీష్,చేరాల లింగస్వామి, చేరాల నరేష్,వంగూరి రాజకుమార్, వంగూరి కుమార్, ధనమోనీ విజయ్, పుప్పాల శివ, గునిగంటి శేఖర్, గునిగంటి శంకర్, చేరాల శ్రీకాంత్, దొడ్డమోని ఉదయ్, చేరాల నిఖిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలో దేవస్థానం పెన్షనర్ల భవన నిర్మాణానికి కృషి

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో దేవస్థానం పెన్షనర్ల భవన నిర్మాణానికి కృషి చేస్తున్నామని దేవస్థానం పెన్షనర్ల సంఘం నాయకులు ప్రకటించారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో వేదాద్రి ఫంక్షన్ హాల్ లో పెన్షనర్స్ డే సందర్భంగా దేవస్థానం పెన్షనర్ల సంఘం 28వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ యాదగిరిగుట్టలో పెన్షనర్ల సంఘం భవన నిర్మాణానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. ఇందుకు ప్రభుత్వం తగినంతగా స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా నగదు రహిత హెల్త్ కార్డులు అందించేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అదేవిధంగా దేవస్థానం పెన్షనర్లకు ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లకు అందే అన్ని సౌకర్యాలను తమకు కూడా అందించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు తమ కృషి చేస్తామని అన్నారు. గుట్టలో వీరికి భవన నిర్మాణానికి తగిన విధంగా స్థలం కేటాయించి సహకరిస్తామని అన్నారు. ఇతరత్రా ఏ సమస్యలు ఉన్న వీరికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పెన్షనర్ల సంఘం నాయకులు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పలువురు పెన్షనర్ల సంఘం నాయకులను శాలువాలు పూలమాలతో సత్కరించారు. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరై తమ సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించిన ప్రభుత్వ విప్ ఆలేరు





ఎమ్మెల్యే బీర్లు ఐలయ్యను పెన్షనర్ల సంఘం నాయకులు సాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి కొక్కొండ యాదగిరి, ఉపాధ్యక్షులు బాలనర్సయ్య, హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ రిటైర్డ్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రిటైర్డ్ ఏఈవో వేముల రామ్మోహన్, ఇతర కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు తదితరులు ఉన్నారు.

# నల్లగొండ జిల్లా ఇంచార్జ్ డా.సంపత్‌కు స్వాగతం పలికిన రాజా రమేష్



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఏఐసీసీ సెక్రటరీ, ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ సంపత్ కుమార్‌ని, ఎమ్మెల్సీ, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి స్వాగతం పలికిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో రాజ ప్రసాద్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పగాడాల నాగరాజు, రాంబాబు, సురేష్, సంతోష్ రెడ్డి, ముని నాయక్, శ్రీకాంత్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని సోమవారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్ఛారణ చేత,సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది..లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. అదేవిధంగా తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని, ఆర్జిత పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు. యాదాద్రి శ్రీలక్ష్మీ నారసింహ స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హెూమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు, వివిధ రకాల పూలతో బిల్వ పత్రాలతో, ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. అనంతరం స్వామి వారిని భక్తులకు దర్శింపచేశారు.